నమస్తే తెలంగాణ
# మహబూబ్‌నగర్ నారాయణపేట
5 | మహబూబ్‌నగర్, మంగళవారం 5 మార్చి 2024 | MAHABUBNAGAR NARAYANPET

హైదరాబాద్‌లోనితె లంగాణభ వన్‌లో సోమవారంబీఆ ర్ఎస్‌వరి ఫ్రంగ్ ప్రెసిడెంట్‌కేటీ ఆర్ఉ మ్మడిమ హబూబ్‌నగర్‌జి ల్లా ఎమ్మెల్యేలు విజ యుడు, బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి, ఎమ్మెల్సీలు చల్లావెం కట్రామిరెడ్డి, సురభి వాణీదేవి,మా జీ మంత్రులు శ్రీనివాస్‌గౌడ్,ని రంజన్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యేలు గువ్వల బాలరాజు, మర్రి జనార్దన్‌రెడ్డి, లక్ష్మా రెడ్డి, జైపాల్‌యాదవ్, బీరం హర్షవర్ధన్‌రెడ్డి, అంజయ్య యాద వ్‌తో సమావేశమయ్యారు. స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఉపఎన్నికలకుస ంబంధించిది శానిద్దేశం చేశారు.



- శ్రీగిరికివేలా దిగా శివస్వాముల పాదయాత్ర
- కైలాస నాథుడినిత లుస్తూ ముందుకు అడుగులు
- రాత్రీ పగలు, ఎండను సైతం లెక్కచేయకుండా..
- మాలధారులతోస ందడిగా మారిన రహదారులు
- పంచాక్షరీజ పంతో మార్మోగుతున్న నల్లమల
- మహాశివరాత్రి రోజు శంకరుడిదర్శనానికి సన్నద్ధం
- ఉమ్మడి పాలమూరు జిల్లాలో ఆధ్యాత్మిక శోభ
- అడుగడుగునా స్వాములకు దాతల సేవాభావం

# మొదినండడా.. మేనేపాదడే

### 13వసారి కాలినడకన వెళ్తున్నా..

మహాశివరాత్రికి శ్రీశైలం వెళ్లి స్వామివారిని మొక్క డంఆ నవాయితీగా వ స్తోంది. మల్లన్న సన్నిధికి కాలినడకన వెళ్లడం ఇది 13వ సారి. మా ఊరి నుం చిశ్రీశై లానికి 200 కిలో మీటర్లకు పైగా ఉంటుంది. 30 మందిమి కలిసి నడుచు కుంటూ వెళ్తున్నాం. ఐదు రోజులు నడిచి శ్రీశైలానికి చేరుకుంటాం. రాత్రి వేళ పడుకొని ఉదయం, సాయం త్రం పూట నడుస్తాం. ఎండ ఎక్కువైతే మధ్యలో నీడ చూసుకోని విశ్రాంతితీ సుకుంటాం.

*- కృష్ణయ్య, దొడ్డుపల్లి, నవాబ్ పేట మండలం*

### ఇబ్బ ంది అయినా వెళ్తాం..

కాలినడకన వెళ్లడం కొం చెంఇ బ్బంది గా ఉన్నా స్వామిని త లుస్తూ వె ళ్తుంటాం. నే ను మాల ధ రించడం ఇది ఎనిమిదో సారి. మార్గ మధ్యంలో చ లివేంద్రాలు, మజ్జిగ, అన్న దాన, వి శ్రాంతి కేంద్రాలుఆ దుకుంటు న్నాయి. శ్రీ శైలం వెళ్తేమ ంచిజ రుగుతుం దని చాలామందికిన మ్మకం. అందుకే ఎన్ని ఇబ్బందు లు ఎదురైనా కాలినడకన వెళ్తాం. ఇరుము డి సమర్పించి మల్లన్నను దర్శించుకునిమ రు సటిరోజుతి రిగొస్తాం.

*- నరేశ్, శివమాలధారుడు, పోలేపల్లి, జడ్చర్ల మండలం*

### మల్లన్నను చూడాలని..

మద్దిమాల్ నుంచి కా లినడకనశ్రీ శైలానికివె ళ్తున్నాం. మా ఆయన శి వమాలధరి ంచాడు. నే ను కాలినడకనవెళ్లడం ఇది మూడోసారి. శ్రీశై లం వెళ్లి స్వామిని చూ డాలనేది మా కోరిక. నా లుగు రోజులుగా నడు స్తున్నాం. మరో రెండు రోజుల్లోనిశ్రీశై లానికివె ళ్తాం. స్వామిని తలుచుకుంటూ నడక సాగిస్తున్నాం. రాత్రి అయితే మా వెంట వెహికిల్‌ఉ ంటుంది. మధ్యలోపడు కొని తెల్లవారాక నడుస్తాం. మా ఏరియాను ంచి వేలమందిన డుచుకుంటూ వస్తారు.

*- లక్ష్మి, మద్దిమాల్ గ్రామం, వికారాబాద్ జిల్లా*

### సందడిగా మారిన రహదారులు

ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా నుంచి శివస్వా ములు శ్రీగిరికి పాదయాత్రచే పట్టారు. దీంతో పల్లె, పట్నం స్వాముల యాత్రతోసం దడిగా మారాయి. నాగర్‌కర్నూల్ పట్టణం మీదుగా యాత్రికులు పెద్ద ఎత్తునతర లివెళ్తున్నారు. కర్ణాటక, ఉమ్మడి పాల మూరు జిల్లాలోని పలు గ్రామాలకు చెందిన భక్తు లు, స్వాములు జోగుళాంబ గద్వాల, నారాయణ పేట,వన పర్తి,మ హబూబ్‌నగర్,వికా రాబాద్, రంగారెడ్డి జిల్లాలు, తాండూరు, కోస్గి నుంచి వచ్చే భక్తులు నాగర్‌కర్నూల్,అ చ్చంపేట, మన్ననూరు మీదుగాశ్రీశై లానికివెళ్తున్నారు. అలాగే ఉత్తర తెలం గాణ జిల్లాలకు చెందిన ప్రాంతాల వాసులు, మహా రాష్ట్ర నుంచి వచ్చే భక్తులుహై దరాబాద్, కల్వకుర్తి, హాజీపూర్,మ న్ననూరు మీదుగాశ్రీగి రికి చేరుకుం టున్నారు. కొల్లాపూర్, పాన్‌గల్,వీప నగండ్ల, పెబ్బేరు నుంచి వచ్చే భక్తులు లింగాల మీదుగా అటవీ ప్రయాణం చేసి కైలాసవాసుడి సన్నిధికి చేరుకుంటున్నారు.

పాదయాత్రగా వెళ్తున్న స్వాములు

### భక్తిభావంతో పాదయాత్ర

మహాశివరాత్రి పర్వదినానికి వేళైంది. మరో మూ డ్రోజుల్లో పండుగ రానున్నది. కానీ అంతకంటే వా రం ముందు నుంచే ఉమ్మడి పాలమూరులో ము ఖ్యంగా నల్లమల ప్రాంతంలో పండుగ శోభ సంత రించుకున్నది. హిందువులందరికీ శివరాత్రి ఎంతో ముఖ్యమైన పండుగ. ఇందులో భాగంగా ఉపవాస దీక్షలతోపాటు శివాలయాల్లో పూజలు చేసి భక్తిని చాటుకొంటుంటారు. ఇదిలా ఉంటే ప్రముఖ జ్యో తిర్లింగ పుణ్యక్షేత్రంగా బాసిల్లుతున్న శ్రీశైలంలోని మల్లికార్జునస్వామి, శక్తిపీఠమైన భ్రమరాంబదేవిని దర్శించుకునేందుకు శివభక్తులు పయనమయ్యారు. నియమ నిష్ఠలతో మాలధారణ చేసిన స్వాములు వివిధ ప్రాంతాల నుంచి శ్రీగిరికి పాదయాత్ర చేప ట్టారు. నాగర్‌కర్నూల్ జిల్లా కేంద్రం నుంచి 130 కి.మీ., పాలమూరు నుంచి 180 కి.మీ. దూరంలో క్షేత్రం విరాజిల్లుతోంది. అలాంటి మహిమాన్విత క్షేత్రానికి మొక్కులు తీర్చుకునేందుకు వేలాదిగా భ క్తులు తరలివెళ్తుంటారు. కాగా కాలినడకన వెళ్లడం ఈ క్షేత్రం మహిమాన్వితాన్ని మరింత పెంచుతోంది. ఉమ్మడి జిల్లాతోపాటు కర్ణాటక నుంచి సైతం వేలాది మంది శివరాత్రి వరకు స్వామి సన్నిధికి చేరుకునేం దుకు యాత్రగా బయలు దేరారు. వారి వారి ప్రాం తాల నుంచి పండుగ వరకు చేరుకునే రోజులను బట్టి శివ భక్తులు కాలినడకను ఆరంభించారు. ఇలా పది రోజుల ముందు నుంచే యాత్ర మొదలుపె ట్టారు. మహబూబ్‌నగర్, వనపర్తి, గద్వాల, జడ్చర్ల, నాగర్‌కర్నూల్ తదితర ప్రాంతాల నుంచి సైతం స్వా ములు ఇరుముడులతో చేరుకొంటున్నారు. గుంపు లుగుంపులుగా యాత్రికులు శివనామస్మరణ చేసు కుంటూ వెళ్తున్నారు. మహబూబ్‌నగర్ నుంచి శ్రీశై లం వరకు ప్రధాన రహదారి శివ భక్తులతో సందడి గా మారింది. రాత్రీపగలు తేడా లేకుండా యాత్ర చే పట్టడం విశేషం. ఎండ, చలిని సైతం లెక్క చేయ కుండా.. భక్తి పారవశ్యంతో ముందుకు కదులుతు న్నారు. శివ స్వాములతోపాటు భక్తులు సైతం మొ క్కుగా పాదయాత్ర చేపట్టి శ్రీశైలం చేరుకుంటున్నారు.

### అభయారణ్యంలో సైతం..

శివస్వాములు పాదయాత్రగా నల్లమల అడవి మీ దుగా శ్రీశైలానికి చేరుకుంటున్నారు. అభయారణ్యాన్ని సైతం లెక్కచేయకుండా యాత్ర కొనసాగిస్తున్నారు. ఎత్తయిన కొండలను ఎక్కుతూ, దిగుతూ స్వామి సన్నిధి కి చేరుకుంటున్నారు. ఓవైపు కాళ్లు, శరీరం నొ ప్పులు పెడుతున్నా, వాపులు, బొబ్బలు వ చ్చినా.. అనారోగ్య సమ స్యలు తలెత్తుతున్నా, చేత్తో కర్రను ఊతం చేసు కుంటూ దాదాపు 200 కిలోమీటర్ల దూరంలో ఉన్న మల్లన్నను దర్శించుకునేందుకు భక్తులు పయనిస్తు న్నారు.

### అప్రమత్తంగా ఉండాలి

శివస్వాములు పాదయాత్ర చే పట్టిన నేపథ్యంలో పలు జాగ్ర త్తలు పాటించాలని పోలీసులు సూచిస్తున్నారు. నల్లమల అ టవీ ప్రాంతంలో, రోడ్ల వెం ట యాత్ర నేపథ్యంలో అప్ర మత్తంగా ఉండాలని సూచి స్తున్నారు. పోలీసు శాఖ ని రంతరం పెట్రోలింగ్ నిర్వ హిస్తున్నది. అభయారణ్యం లో జాగ్రత్తలపై అవగాహన కల్పిస్తున్నది. అభయారణ్యం లో చిరుతలు, పెద్దపులుల కద లికలపై జాగ్రత్తగా ఉండాలని సూ చిస్తున్నారు. రోడ్లకు ఎడమ వైపున నడవడం, రోడ్లపై విశ్రాంతి తీసుకోరా దని, అడవిలో మంటలు పెట్టరాదని, ప్లా స్టిక్ సామగ్రి ఎక్కడ పడితే అక్కడ వేయొద్దని పోలీస్, ఫారెస్ట్ అధికారులు సూచిస్తున్నారు.

> ఆదిభిక్షువు సేవలో శివస్వాములు తరిస్తున్నారు. జగద్రక్షకుడి పూజకు అశేషంగా ఆరాటపడుతున్నారు. మదినిండా మనోహరుడిని స్మరిస్తూ శ్రీగిరికి వేలాది సంఖ్యలో కాలినడకన పయనమయ్యారు. దీంతో నల్ల మల అభయారణ్యంలో పంచాక్షరి జపం ప్రతిధ్వనిస్తు న్నది. శంభో శంకరా.. హరహర మహాదేవా.. ఈశ్వరా.. పర మేశ్వరా.. ఓం నమఃశివాయ.. శివోహం.. వస్తున్నాం మల్లన్నా.. అనే నామస్మరణతో నిత్యం పులకించిపోతు న్నది. పల్లె మొదలు పట్నం వరకు.. ఉమ్మడి పాలమూరు జిల్లాతోపాటు తెలంగాణ నుంచి మాలధారులు పెద్ద ఎత్తున శ్రీశైలానికి పాదయాత్రగా వెళ్తున్నారు. రాత్రి, పగలు తేడా లేకుండా మండుటెండను సైతం లెక్క చేయకుండా భక్తి భావనలో కైలాస నాథుడిని తలుస్తూ ముందుకు కదులు తున్నారు. రోడ్లన్నీ శివభక్తులతో సందడిగా మారాయి. 8న మహాశివరాత్రి వేడుక రోజు పరమేశ్వరుడిని ప్రసన్నం చేసుకునేలా ముందు నుంచే యాత్రలు చేపట్టగా ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా ఆధ్యాత్మిక శోభ సంతరించుకున్నది. దాతల సేవాభావం స్వాము లకు అడుగడుగునా అందుతున్నది.
>
> *- నాగర్‌కర్నూల్, మార్చి 4 (నమస్తే తెలంగాణ)*

నాగర్‌కర్నూల్‌లో భిక్ష చేస్తున్న శివస్వాములు

### దాతల సేవాభావం..

రహదారులన్నీ శివభక్తులతో సందడిగా మారాయి. దాత లు ముందుకొచ్చి సేవాభావం చాటుతున్నారు. పట్టణ శివా రు ప్రాంతాల్లో విడిది చేస్తున్న శివస్వాములు, భక్తులతో వా రం ముందే ఈ ప్రాంతం శివరాత్రి శోభను సంతరించుకున్న ది. ఇక శివ స్వాముల కోసం కుల, మతాలకతీతంగా ప్రజా నీకం స్పందిస్తున్నది. శ్రీశైలం రహదారి పొడవునా అల్పా హారం, భోజనం, పండ్లు పంపిణీ చేస్తున్నారు. స్వచ్ఛంద సంస్థలు, వ్యాపారులు రోడ్లు, శివారు ప్రాంతాల్లో టెంట్లు వేసి నీ డ, నీళ్లను అందిస్తున్నారు. విడిది కోసం టెంట్లను ఏర్పాటు చేశారు. అన్నదానాలు, ఫలహారాలు, నీటి వసతితోపాటు రెస్ట్ తీసుకునేలా వసతులు కల్పించి వారి సేవలో తరిస్తున్నారు. అనారోగ్యానికి గురైన వారికి మందులు అందిస్తూ స్వాములపై ప్రేమను చాటుకొంటున్నారు. స్వాముల యాత్రతో నల్ల మలలో ఆధ్యాత్మిక శోభ నెలకొన్నది.



ఆటోలో ఇరుముడులను ఉంచిన స్వాములు

శ్రీశైలం వెళ్లే దారిలో విశ్రాంతి తీసుకుంటున్న స్వాములు

# మల్లన్న మంత్రం

- దారిపొడవునా చలివేంద్రాలు, అన్నదానాలు
- ముందుకొచ్చిన స్వచ్ఛంద సంస్థలు
- సౌకర్యాల కల్పనలో విఫలమైన అధికారులు

అచ్చంపేట, మార్చి 4 : నల్లమలలో శివ మాల ధారుల రద్దీ పెరిగింది. శ్రీశైల మల్లన్న దర్శనానికి ఇరు ముడులతో స్వాములు కాలినడ కన వెళ్తుండడంతో అటవీ ప్రాంతం శివనామస్మరణతో మార్మోగుతున్నది. వివిధ ప్రాంతాల నుంచి పాదయాత్రగా శ్రీగిరికి చేరుకుంటున్నారు. వీరి సౌకర్యార్థం దారి పొడవునా స్వచ్ఛంద సంస్థల ఆధ్వ ర్యంలో అన్నదాన కేంద్రాలు, చలివేంద్రాలు, పండ్లు, మజ్జిగ పంపిణీతోపాటు విశ్రాంతి కేంద్రాలు ఏర్పాటు చేశారు. ఎండలు ముదరడంతో ఉదయం, సా యంత్రం స్వాములు నడక సాగించి మధ్యాహ్నం విశ్రాంతి తీసు కుంటున్నారు.

శ్రీశైలానికి కాలినడక న వెళ్తున్న భక్తులు, శివ మాలధారులకు అధికార యంత్రాంగం సౌకర్యా లు కల్పించడంలో విఫల మమైందనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. దారిపొ డవునా చలివేంద్రాలు, వైద్యశిబిరాలు, పాతాళ గంగ వద్ద స్నానమాచ రించే భక్తుల కోసం తా త్కాలిక మూత్రశాలలు, బట్టలు మార్చుకు నేందుకు తాత్కాలిక గదులు, సేద తీరేందుకు విశ్రాంతి కేంద్రాలను ఏర్పాటు చేయాలి. సంబంధిత శాఖల అధికారులు సమావేశమై ఏర్పాట్లపై చర్చించాలి. మన్ననూర్, వటువర్ల పల్లి, దోమలపెంట, పాతాళగంగ ప్రాంతాల్లో వైద్యశిబిరాలు, చలివేంద్రాలు, విశ్రాంతి కేం ద్రాలు ఏర్పాటు చేయాలి. శివరాత్రికి మూడు రోజుల సమయమే ఉండగా నేటికీ ప్రభు త్వపరంగా ఎలాంటి చర్యలు చేప ట్టలేదు. కాగా, శివస్వా ములు, భక్తులకు స్వ చ్ఛంద సంస్థలు అండగా నిలుస్తున్నాయి.

**పెట్రోలింగ్ బృందాల ఏర్పాటు**

మన్ననూర్ నుంచి దోమలపెంట వరకు అటవీ మార్గంలో కాలినడకన వెళ్తున్న శివస్వా ములకు కార్చిచ్చు, ప్లాస్టిక్ నివారణ కోసం అవగాహన కల్పించేందుకు మూడు పెట్రో లింగ్ బృందాలను ఏర్పాటు చేశారు. దారిపొ డవునా పెట్రోలింగ్ నిర్వహిస్తూ మంటలు పెట్టి వంటలు చేయకుండా, ప్లాస్టిక్ కవర్లు ఉ పయోగించకుండా అవగాహన కల్పిస్తున్నా రు. అటవీశాఖ ఆధ్వర్యంలో మూడు చలివేం ద్రాలు ఏర్పాటు చేసినట్లు మన్ననూర్ ఎఫ్‌ఆ ర్‌వో ఈశ్వర్ తెలిపారు. ఇప్పటికే కార్చిచ్చు కారణంగా వేల హెక్టార్లలో అడవి దగ్ధమైన కారణంగా అడవిలో పొయ్యి పెట్టి వం ట చేయొద్దని పోలీసులు సూచి స్తున్నారు.

# తొలిరోజు నిల్

- స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఎన్నికకు నామినేషన్ల ఘట్టం షురూ
- ఉపఎన్నిక పోరుకు నోటిఫికేషన్ విడుదల చేసిన కలెక్టర్
- రేపే ఓటరు తుదిజాబితా విడుదల

మహబూబ్‌నగర్, మార్చి 4 (నమస్తే తెలంగాణ ప్రతినిధి): ఉమ్మడి మహ బూబ్‌నగర్ జిల్లా స్థానిక ప్రజాప్రతినిధుల ఎమ్మెల్సీ ఉపఎన్నికలకు సోమవా రం కలెక్టర్, రిటర్నింగ్ ఆఫీసర్ రవినాయక్ నోటిఫికేషన్ విడుదల చేశారు. ఈ నోటిఫికేషన్ విడుదల కాగానే నామినేషన్ల స్వీకరణ పర్వం ప్రారంభమైంది. ఈ నెల 11వ తేదీ వరకు ఉపఎన్నికలకు సంబంధించి నామినేషన్లను మహ బూబ్‌నగర్ కలెక్టర్‌కు సమర్పించాల్సి ఉంటుంది. ఎమ్మెల్సీ ఉపఎన్నిక తొలి రో జు ఎలాంటి నామినేషన్లు దాఖలు కాలేదని అధికారులు ప్రకటించారు. కాగా 2021 తుదిజాబితా ప్రకారం ఓటర్ల మార్పులు చేర్పులకు గానూ ఈనెల 6వ తేదీ వరకు గడువు విధించారు. ఎమ్మెల్సీ ఉప ఎన్నికలకు సంబంధించి తుది ఓటరు జాబితాను 6వ తేదీన ప్రకటిస్తారు. ప్రస్తుతం అధికారిక లెక్కల ప్రకారం 1,450మంది ఓటర్లు ఉన్నారు. ఉమ్మడి జిల్లాలోని ప్రతి రెవెన్యూ డివిజన్‌లో పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేయనున్నారు. మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రం లోని బాలుర కళాశాలలో ఓట్ల లెక్కింపు కేంద్రాన్ని ఏర్పాటు చేయనున్నట్లు అధికారులు వెల్లడించారు. అయితే ఉపఎన్నికలకు నోటిఫికేషన్ విడుదల కావ డంతో అన్ని రాజకీయ పక్షాలు అభ్యర్థుల ఎంపికలో తలమునకలయ్యాయి. కాగా కాంగ్రెస్, బీఆర్ఎస్‌ల మధ్య ప్రధాన పోటీ ఉంటుందని అందరూ భావి స్తున్నారు. ఇప్పటికే అధికార కాంగ్రెస్ పార్టీ ఆపరేషన్ ఆకర్ష్ పేరిట బీఆర్ఎస్ ప్రజాప్రతినిధులను కొనుగోలు చేసే ప్రయత్నం చేస్తున్నదని విమర్శలు వస్తు న్నాయి. కాంగ్రెస్, బీఆర్ఎస్‌లు పోటీ పడితే మాత్రం ఉపఎన్నిక రసవత్తరంగా మారే అవకాశం ఉంది. బీఆర్ఎస్ అభ్యర్థిగా మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్ రెడ్డి అభ్యర్థిత్వం దాదాపుగా ఖరారైనట్లు తెలుస్తోంది. ఇక కాంగ్రెస్ నుంచి ఎవరునిల బడతారు అనేది ఆ పార్టీ ఇంకా ప్రకటించలేదు.

## భూ సమస్యను పరిష్కరించాలి

- అధికారుల తప్పిదంతో ప్రభుత్వ భూమిగా నమోదు
- తనపేరిటమా ర్చాలనిబా ధిత మహిళఆ వేదన
- కలెక్టరేట్‌లోఆ త్మహత్యాయత్నం

గద్వాల, మార్చి 4 : భూ సమస్యను పరిష్కరించాలని కోరుతూ కలెక్టరేట్‌లో పురుగుల మందు డబ్బాతో బాధిత మహిళ హల్‌చల్ చేసిన ఘటన సోమవారం చోటు చేసుకున్నది. వివరాల్లోకి వెళితే.. వడ్డేపల్లి మండలం రామాపురం గ్రామానికి చెందిన గోకారిబీకి 416 సర్వే నంబర్‌లో ఎకరా పొలం ఉన్నది. అయితే, అధికారుల తప్పిదంతో రెవెన్యూ రికార్డులో ప్రభుత్వ భూమిగా నమోదైంది. కాగా, ఆ భూమిని రికార్డులో తన పేరిట మార్చాలని కోరుతూ బా ధిత మహిళ కొన్ని రోజులుగా కలెక్టరేట్ చుట్టూ తిరుగుతున్నది. అ యినా అధికారులు పట్టించుకోకపోవడంతో అదనపు రెవెన్యూ కలె క్టర్ కార్యాలయం ఎదుట పురుగులమందు తాగేందుకు యత్నిం చింది. అటూఇటూ పొర్లుతూ హల్‌చల్ చేసింది. గమనించిన అధి కారులు అడ్డుకొని పోలీసులకు అప్పజెప్పారు. విచారణ జరిపి న్యాయం చేస్తామని అధికారులు తెలిపారు.

పురుగుల మందు డబ్బాతో బాధిత మహిళ గోకారిబీ

# కోడ్‌తో 'గృహజ్యోతి'కి బ్రేక్!

- ఎన్నికల సమయమంటూ అమలు చేయని వైనం
- సీఎం సొంత జిల్లాలో ఉచిత విద్యుత్‌కు మంగళం

మహబూబ్‌నగర్, మార్చి 4 : ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలో ఉచి త విద్యుత్ పథకానికి బ్రేక్ పడింది. ఇందుకు ఎన్నికల కోడ్ కంటే ముం దుగా ఈ పథకం అమలుకు శ్రీకారం చుట్టకపోవడంతో సీఎం సొంత జిల్లాలో ఉచిత విద్యుత్ అమలు కోడ్ ముగిసే వరకు ఆగనున్నది. రాష్ట్ర వ్యాప్తంగా 200యూనిట్ల ఉచిత విద్యుత్‌ను అందిస్తామని కాంగ్రెస్ ప్రభు త్వం చెప్పిన విషయం విధితమే. స్థానిక సంస్థల శాసన మండలి ఉపఎ న్నికల కోడ్ రావడంతో మార్చిలో వినియోగదారులు బిల్లులు చెల్లించా ల్సిందే. ఉచిత విద్యుత్ ఈ నెలలో వస్తుందని అనుకున్న విద్యుత్ విని యోగదారులకు చేదు అనుభవం మిగలనున్నది. ఎన్నికల కోడ్ ఏప్రిల్ 4వ తేదీన ముగియనున్నది. అయితే ఈ కోడ్ అమలులో ఉండగానే పార్ల మెంట్ ఎన్నికల కోడ్ కూడా వస్తుందని, ఇక ఈ పథకం అమలు కావా లంటే జూన్ వరకు ఆగాల్సిందేనని పలువురు చర్చికుంటున్నారు. ముందు గానే కాంగ్రెస్ సర్కారు ఉచిత విద్యుత్ పథకాన్ని అమలు చేసి ఉంటే ఉ మ్మడి జిల్లా వ్యాప్తంగా ఈ నెలలోనే ఉచిత విద్యుత్ అమలై ఉండేదని విని యోగదారులు భావిస్తున్నారు. ఏది ఏమైనా ఉచిత విద్యుత్ అమలుకు కోడ్ ముగిసే వరకు వినియోగదారులు వేచి చూడాల్సిందే.

**కోడ్ ముగిసిన తర్వాతే అమలు..**

ఎన్నికల కోడ్ ముగిసిన వెంటనే ఉచిత విద్యుత్‌ను అమలు చేస్తాం. ప్ర స్తుతం ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా ఉచిత విద్యుత్ పథకం అమలు కాదు. అయితే విద్యుత్ వినియోగదారుల ఇప్పుడు చెల్లించిన డబ్బులకు సరిపో నూ ఉచిత విద్యుత్‌ను కోడ్ ముగిసిన తరువాత అందిస్తాం. ఈ విషయం లో ఎవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదు.

*- వెంకటరమేశ్, విద్యుత్ శాఖ ఎస్ఈ, మహబూబ్‌నగర్ జిల్లా*

# శ్రీగిరి.. భక్తఝరి

శ్రీశైలం, మార్చి 4 : శ్రీశైల క్షేత్రంలో మహా శివ రాత్రి బ్రహ్మోత్సవాలు వైభవంగా కొనసాగుతున్నా యి. వివిధ ప్రాంతాల నుంచి భక్తులు వేలాదిగా తర లిరావడంతో సోమవారం శ్రీగిరి క్షేత్రం కిక్కిరిసింది. భక్తుల రద్దీ దృష్ట్యా మూడుగంటల సమయం పడు తున్నది. అలంకార దర్శనానికి ఇబ్బందులు లేకుం డా ఏర్పాట్లు చేసినట్లు ఈవో పెద్దిరాజు తెలిపారు. ఆన్‌లైన్‌లో టికెట్లు పొందిన, కాలినడకన శ్రీశైలానికి వస్తున్న యాత్రికులతోపాటు శివమాలధారులకు ప్ర త్యేక క్యూల ద్వారా దర్శనం కల్పిస్తున్నారు. క్యూలో భక్తులకు తాగునీరు, మజ్జిగ అందిస్తూ ఉదయం 10 గంటల నుంచి అన్నదాన మహాప్రసాదాన్ని అం దుబాటులో ఉంచారు. బ్రహ్మోత్సవాల్లో భాగంగా భ్రమరాంబ, మల్లికార్జునస్వామివార్లు మయూర వాహనంపై భక్తులకు దర్శనమిచ్చారు. నాలుగో రో జు స్వామి, అమ్మవార్లకు పూజలు శాస్త్రోక్తంగా జరి పించారు. ఉదయం చండీశ్వరపూజ, మండపారా ధన, కలశార్చన, రుద్రపారాయణం, రుద్రహో మం, చండీహోమం, సాయంత్రం ప్రత్యేక పూజల అనంతరం స్వామి, అమ్మవార్లను మయూర వాహ నంపై ఊరేగించారు. కాగా, భ్రమరాంబ, మల్లికా ర్జున స్వామికి టీటీడీ తరపున పట్టువస్త్రాలు సమ ర్పించారు. టీటీడీ ఈవో ధర్మారెడ్డికి ఆలయ కమిటీ చైర్మన్ చక్రపాణిరెడ్డి, ఈవో పెద్దిరాజు స్వాగతం పలి కారు. గ్రామోత్సవంలో ఈఈ రామకృష్ణ, పీఆర్‌వో శ్రీనివాసరావు, ఏఈవోలు, శ్రీశైల ప్రభ సంపాదకు లు, వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

పాతాళగంగ వద్ద భక్తుల సందడి